తారాస్ కేఫ్ రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కడప అర్బన్: కడప నగరంలో తారాస్ కేఫ్ రెస్టారెంట్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సినీ తారలు గగన్ విహారి, అనన్య నాగేళ్ల, కార్తీక్ మహారాజ్ కోరారు. సోమవారం నగరంలోని గాంధీనగర్ హైస్కూలు వద్ద ఏర్పాటు చేసిన తారాస్ కేఫ్‌ను వారు ప్రారంభి మాట్లాడుతూ ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి ఏర్పాటు చేసిన తారాస్ కేఫ్‌లో అనేక ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో రుచికరమైన ఆహార పదార్థాలకు తారాస్ కేఫ్ కేంద్ర బిందువుగా మారగలదని తెలిపారు. టిఫెన్, బిర్యానాలు, ప్రత్యేక వంటకాలకు ఈ కేఫ్ నిలయమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రెస్టారెంట్‌ను సందర్శించి సరికొత్త రుచులను ఆస్వాదించి నిర్వాహకులను ఆదరించాలని కోరారు. జిల్లాలో అనేక చారిత్రాక ప్రాంతాలు ఉండడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పెద్ద ఎత్తున నగర వాసులు పాల్గొన్నారు.

ఊపందుకున్న 'స్థానిక' వేడి!

- ఎన్నికల ప్రచారంలో వైసిపి జోరు
- ఒంటిమిట్ట టిడిపిలో ముక్కోణపు రాజకీయం
- జడ్‌పిటిసి అభ్యర్థిని ఎంపిక చేయలేని వైనం
- పులివెందులలో టిడిపి బ్లాక్‌మెయిల్ రాజకీయం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో జడ్‌పిటిసి ఉప ఎన్నికల రాజకీయం వేడెక్కింది. ఈనెల ఒకటిన నామినేషన్ దాఖలు దగ్గర నుంచి మంగళవారం నాటి స్క్రూటిని వరకు చోటుచేసుకున్న పరిణామాలను పరిశీలిస్తే వైసిపి ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉండగా, టిడిపిలో నిరుత్సాహ, ఊగిసలాట వాతావరణం కనిపిస్తోంది. ఒంటిమిట్ట టిడిపిలో గ్రూపు రాజకీయాల కారణంగా అభ్యర్థిని ఎంపిక చేసుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. పులివెందుల జడ్‌పిటిసి ఎన్నికల ప్రచారంలో వైసిపికి ధీటుగా టిడిపి హెూరాహెూరీగా సాగిస్తున్నప్పటికీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు సాగించని నేపథ్యంలో గెలుపు కష్టమనే వాదన వినిపిస్తోంది. ఏదేమైనా టిడిపి అభ్యర్థుల పరిస్థితి ఆశించిన రీతిలో లేదనే వాతావరణం కనిపిస్తోందని చెప్పవచ్చు. ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. పులివెందుల వైసిపి జడ్‌పిటిసి అభ్యర్థి హేమంత్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి మారెడ్డి లత ఎన్నికల ప్రచారం నువ్వానేనా అనే రీతిలో కొనసాగుతోంది. పులివెందుల జడ్‌పిటిసి పరిధిలో టిడిపి నాయకత్వం అధికార దర్పంతో భారీగా ఎన్నికల ప్రలోభాలకు తెర లేపినట్లు తెలుస్తోంది. ఐదు రోజుల వ్యవధిలోనే పలువురికి రేషన్ డీలర్ దుకాణ కేటాయింపు హామీలు, వైసిపి హయాంలో భూ కబ్జాల కేసుల్లో ఇరుకున్న వైసిపి నాయకులను గుర్తించి వారి కేసుల మాఫీ, డబ్బులను ఎర వేస్తూ ముందుకు సాగుతోందనే వాదన వినిపిస్తోంది.

ప్రచారంలో వైసిపిదే హవా

జిల్లాలో ఒంటిమిట్ట, పులివెందుల ఎన్నికల ప్రచారంలో వైసిపి ముందంజలో కొనసాగుతోంది. పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి, ఇతర ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యే, ఎంపీల అండదండలతో ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం సాగిస్తోంది. వైసిపి నాయకత్వం వైసిపి అభ్యర్థి హేమంత్‌రెడ్డి తండ్రి మరణించిన స్థానంలో బరిలో దిగడంతో ప్రజల సానుభూతి లభించే అవకాశం, వైసిపి సంస్థాగత బలం ఆధారంతో ముందుకు సాగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఒంటిమిట్ట ఎన్నికల ప్రచారంలో వైసిపి అప్రతిహతంగా ముందుకు సాగిపోతోంది. ప్రత్యర్థి వైసిపి అభ్యర్థికి స్థానిక ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి, స్థానిక రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథరెడ్డి, లోక్‌సభ ఎంపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి సామాజిక, రాజకీయ, ఆర్థిక అండదండలతో గెలుపుపై ధీమాతో ముందుకు సాగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఒంటిమిట్ట టిడిపి గ్రూపు రాజకీయాలతో సతమతమవుతోంది.

టిడిపిలో గ్రూపు రాజకీయాల జోరు

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు, మేడా విజయశేఖర్‌రెడ్డి, బత్యాల చెంగల్రాయులు తరుపున గ్రూపు రాజకీయం నడుస్తోంది. చమర్తి అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానానికి 12 మంది నామినేషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. వీరిలో ప్రధానంగా ఇద్దరు ఒసిలు, ఇద్దరు బిసి అభ్యర్థులు ఉన్నట్లు సమాచారం. గ్రూపు రాజకీయాల కారణంగా జడ్‌పిటిసి అభ్యర్థిత్వం, ఎన్నికల ప్రచారం సాగించడంపై సీరియస్‌గా దృష్టి సారించలేని పరిస్థితి కనిపిస్తోంది.

'చమర్తి'కి స్వేచ్ఛనిచ్చేనా!

రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజుకు పూర్తి స్వేచ్ఛనిస్తేగానీ ముందుకు వెళ్లలేని పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే ప్రత్యర్థి వైసిపి నాయకత్వం ఎన్నికల అభ్యర్థిత్వం ఎంపిక, ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఓటుకు రూ.రెండు వేల చొప్పున పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. గ్రామీణ ప్రాంతాలకు నిధులు సైతం చేర వేసినట్లు ప్రచారం నడుస్తోంది. ఓటుకు నోటు పంపిణీ అంశంపై ప్రత్యర్థిని ధీటుగా ఎదుర్కొనే ఆర్థిక సత్తా కలిగిన గ్రూపు నాయకున్ని ఎంపిక చేసి పగ్గాలు అప్ప గించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అసెంబ్లీ ఎన్నిక గుణపాఠం తప్పేనా

జిల్లాలో టిడిపి జడ్‌పిటిసి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఆశించిన రీతిలో సాగడం లేదు. రాష్ట్రంలో అధికారం ఉందనే దర్పంతో నిర్లక్ష్యం, నైరాశ్యం ఏర్పడినట్లు కనిపిస్తోంది. ఒంటిమిట్ట, పులివెందుల జడ్‌పిటిసి ఎన్నికల వ్యూహాలను ఓసారి పరిశీలిస్తే ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఎన్నికల తీరును, ముక్కోణపు గ్రూపు రాజకీయాలను పరిశీలిస్తే కేడర్‌ను గందరగోళంలో పడినట్లు కనిపిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీలో సుగవాసికి కలిగిన అనుభవం పునరావృతం అవుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. టిడిపి రాష్ట్ర నాయకత్వం మేల్కొనాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్ప వచ్చు.

పనిచేయని సెల్‌ఫోన్లు మాకొద్దు

- నిరసనలో అంగన్వాడీల డిమాండ్

కడప : సిడిపిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కడప అర్బన్‌లో అంగన్వాడీ సెల్లులను సిడిపిఒకు వెన్నకి ఇచ్చినట్టు అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, జిల్లా కోశాధికారి ఎంపి.అంజలీదేవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ తెలిపారు. సోమవారం ఈ యాప్‌లు వద్దంటూ సెల్లులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా నెలలుగా సెల్లులు పనిచేయడం లేదని తెలిపారు. అయినప్పటికీ ఐసిడిఎస్ అధికారులు స్పందించకపోవడంతో తప్పని పరిస్థితుల్లో సెల్లులు వెనక్కి ఇస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆ సెల్లులు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. సెల్లులు పనిచేయకపోగా అనేక ఒత్తిడికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఐసిడిఎస్ అధికారులు వెంటనే కొత్త సెల్ ఫోన్లు ఇచ్చి యాప్‌ల భారాన్ని తగ్గించి వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీలు శాంతి వెంగమాంబ, వినీల, భారతి, కవిత, సుమలత, ఉదయ్, విజయ్, కడప అర్బన్ లోని అంగన్వాడీలు పాల్గొన్నారు. **బద్వేలు:** గత ప్రభుత్వంలో అంగన్వాడీకి ఇచ్చిన సెల్‌ఫోన్లు సరిగా పనిచేయడం లేదని, అవి మాకొద్దంటూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను తీవ్ర మనస్థాపానికి గురిచేస్తున్న యాప్‌లను ఉపసంహరించుకోవాలని, పనిచేయని సెల్ ఫోన్లను సిడిపిలకు అప్పగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్‌ను రూపొందించి అంగన్వాడీలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె.నాగేంద్రబాబు, కో-కన్వీనర్ పి.సి.కొండయ్య, యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు కె.సుభాషిని, ప్రాజెక్టు నాయకులు జయప్రద, లక్ష్మీనరసమ్మ, కె.వి.సుభాషిణి, సుజాత, అమ్మణ్ణి, నాగకుమారి, సుధా, శోభ, రాధమ్మ, సుభద్ర, సత్యవతి, నాగలక్ష్మి పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్):** గత ప్రభుత్వంలో అంగన్వాడీకి ఇచ్చిన సెల్‌ఫోన్లు సరిగా పనిచేయడం లేదని, అవి మాకొద్దంటూ స్థానిక రూరల్ సిడిపిఒ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సెల్‌ఫోన్‌లను కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మె సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఒకవైపు సెల్‌ఫోన్లు పనిచేయక, మరోవైపు సిగల్స్ రాక అంగన్వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి విజయ్‌కుమార్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, అధ్యక్షులు రాణి, గీత, నాగలక్ష్మి, రామసుబ్బమ్మ, రాజుపాలెం సెక్టర్ నుంచి ఇందిరమ్మ పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** కొత్తగా మాతృ వందనం పథకం అమలు చేయలేమని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులకు భాగ్యమ్మ, లక్ష్మీదేవి తెలిపారు. సోమవారం ఐసిడీఎస్ కార్యాలయం వద్ద సెల్‌ఫోన్‌లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్, మినీ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

- నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

ప్రజాశక్తి-బద్వేలు

భూ కబ్జాదారుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశినాయన మండలంలోని వరికుంట్ల, నాయనపల్లె, ఆకులనారాయణపల్లె, సావిశెట్టిపల్లె, అక్కింగుండ్ల, ఇటుకలపాడు, కేశనాయనపల్లె కొట్టాలు గ్రామాల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, పేద రైతులు 750 మందికి సొంత భూములు లేవని తెలిపారు. ఇప్పటికే 200 మందికిపైగా సాగు చేసుకుంటున్న భూమి నుండి గత ప్రభుత్వం అధికార పలుకుబడి కలిగిన కొద్దిమంది పెద్దలు పేదలను తరిమేసి ఆక్రమించుకొని అవినీతి అధికారులతో రికార్డులలో ఎక్కించుకున్నారని బాధితులందరూ సోమవారం ధర్నా నిర్వహించారు. వీరి ధర్నాకి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 200 సంవత్సరాలుగా గ్రామాల చరిత్ర ఉందని, ఈ గ్రామాల నిరుపేదలు సొంత భూమి లేక, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, కరువులు వచ్చినప్పుడు వలసలు పోయి ఆరు నెలలు దూర ప్రాంతాలలో పనులు చేసుకుటూ జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరి గ్రామాల రెవెన్యూ ల్యాండ్‌ను ఆయా గ్రామాల్లోని ధనిక ఆధిపత్య వర్గాలకు చెందిన భూ బకాసురులు, పక్క జిల్లాల లోని రాజకీయ పలుకుబడి జరిగిన వాళ్లు, తెలంగాణ రాష్ట్రాల వాళ్లు వచ్చి అధికారుల అవినీతిని ఆసరా చేసుకొని 3,500 ఎకరాల భూముల్లో ఒక్కొక్కరు 50 ఎకరాలు, 100 ఎకరాలు, 200 ఎకరాలు, 300 ఎకరాల వరకు రికార్డు ట్యాంపరింగ్ చేసి ఫామ్ హౌస్‌లు నిర్మించుకొని, చట్ట విరుద్ధంగా అనుభవించుకుంటున్నారని విమర్శించారు. అడవి జంతువులను పట్టుకొని డిన్నర్లు చేసుకుంటున్నట్లు పలుమార్లు పత్రికల్లో ప్రధాన శీర్షికలుగా రాసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ భూమిలో కొంత భాగం టిడిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. చేయాల్సింది ఇంకా చాలా ఉందని అది చేసినప్పుడే సంపూర్ణ విశ్వాసం ప్రభుత్వానికి వస్తుందని హితవు పలికారు. స్థానిక భూమిలేని పేద ప్రజలందరికీ పంచుతామని ప్రతిపక్షంలోని నాటి టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని, ప్రజలు నమ్మి టిడిపికి ఓట్లు వేసి, వేపించారని, ఇప్పుడు ఆ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌కు అప్పగిస్తామనడం అన్యాయమని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ పేదలకు భూమి ఇస్తామని గతంలో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. స్థానిక భూమి లేని నిరుపేదలకే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం రావడానికి పోరాడిన ప్రజలకు మేలు చేయకుండా,

ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పేదలు, సిపిఎం నాయకులు

స్థానిక అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ దాటవేయటం, టిడిపి పెద్ద నాయకులు చూసి చూడనట్టు తల తిప్పుకోవడం, పౌర ప్రజా సమాజం వ్యతిరేకత గతంలో వైసిపి ఎదుర్కొన్నట్లే, భవిష్యత్తులో టిడిపి ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. 12 సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములు భూకబ్జాదారులు, గ్రామీణ ధనిక ఆధిపత్య వర్గాల చేతుల్లోకి పోకముందే పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ అక్రమంగా అనర్హులైన భూకబ్జాదారులు పేదలు దున్నుకుంటున్న, భూములను లాక్కుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో తిరగబడిన దళితులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని చెప్పారు. ప్రభుత్వం మారితే మాకు న్యాయం జరుగుతుంది, మేము దున్నుతున్న భూములు మాకే వస్తాయని ఆశపడ్డ దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లకుండా వారికి భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూ కబ్జాదారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ భూములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ఇవ్వకూడదని, అలా ఇస్తే పేదలకు అన్యాయం జరుగుతుందని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం కాశినాయన మండలం కార్యదర్శి ఎం.పోలయ్య, వరికుంట్ల బాబు, సుబ్బారావు, నాయన పల్లె లక్ష్మయ్య, కె.ఎన్.కొట్టాల కిరణ్, నాయన పల్లె లక్ష్మయ్య, ఆకుల నారాయణ పల్లె పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, 200 మంది భూ బాధితులు పాల్గొన్నారు.

అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి : సిపిఎం

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

కడప కార్పొరేషన్‌లో జరుగుతున్న చెత్త పన్ను వసూలు, కుక్కల ఆపరేషన్, ఫుట్‌పాత్ వసూళ్లు, అడిషనల్ కార్మికుల సంఖ్య, వేతనాల చెల్లింపుల్లో చోటుచేసుకుంటున్న అవినీతిపై నిజాయితీ గల అధికారి చేత సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో చెత్త పన్ను వసూళ్ల, ఇతర విభాగాల్లో అవినీతిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి నుంచి వసూలు చేసే చెత్త పన్నులు రద్దు చేసిందని, కానీ అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, వస్త్ర పరిశ్రమలు లాంటి వాణిజ్య, వ్యాపార సంస్థల నుంచి వసూలు చేస్తున్న చెత్త పన్ను వసూళ్లలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకుందని పేర్కొన్నారు. ఈ అవినీతిలో 30 మంది శానిటరీ సెక్రెటరీ, ఇన్‌స్పెక్టర్ల పాత్ర కీలకంగా ఉందని తెలిపారు. అవినీతిని ప్రోత్సహించిన వ్యక్తులపై కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్‌ను ఉద్యోగం నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త పన్ను వసూళ్లలో కీలకంగా వ్యవహరిస్తున్న అధికారులతో పాటు కుక్కల ఆపరేషన్, ఫుట్పాత్ వసూళ్లు, అడిషనల్ కార్మికుల జీతాల విషయంలో అవినీతి చోటు చేసుకుందని పేర్కొన్నారు. అడిషనల్ కార్మికుల విషయంలో నెలకు రూ.24 లక్షలు నిధులు దుర్వినియోగం అవుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. మలేరియా విభాగంలో ఫాగింగ్ విషయంలో కిరసనాయిల్ మాత్రమే వాడుతున్నారని చెప్పారు. ప్రజలకు సంబంధించిన పన్నుల విషయంలోనూ, బిల్డింగ్ హనుమతుల విషయంలోనూ, నీటి కనెక్షన్ల మంజూరు విషయంలోనూ పెద్ద ఎత్తున అవినీతి కొనసాగుతుందని పేర్కొన్నారు. దీన్ని అరికట్టేందుకు జిల్లా అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, దస్తగిరిరెడ్డి, కామనూరు శ్రీనివాసులరెడ్డి, నగర కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, కుమారస్వామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, జమీల, కామేశ్వరమ్మ, శివకుమార్, గోపాల కృష్ణయ్య, విజయ్, జార్జి, దాసరి నరసింహ, శేఖర్, గోవిందు, ప్రవీణ్ కుమార్, రెబ్బ నరసింహ, సరిత, శంషాద్, వెంకట సుబ్బయ్య, సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- డిఆర్‌ఒకు ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకుల వినతి

ప్రజాశక్తి-కడప అర్బన్: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, స్థానిక అధికారులు పరిష్కరించాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు కోరారు. సోమవారం డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 11 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించామని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించి జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్‌రాజు, ఎం.నూర్‌బాషా, కె.నారాయణ, ఎం.సిద్దయ్య, ఎన్.బాలకృష్ణ, టి.సుదర్శన్, కృష్ణ, టి.ప్రభాకర్‌రెడ్డి, సి.చెన్నయ్య, అబ్దుల్ గఫార్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

అక్షయ పాత్రకిచ్చే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

ప్రజాశక్తి-కడప అర్బన్: రాష్ట్రంలోని ట్రిపుల్‌ఐటిలో విద్యార్థులకు సంబంధించిన క్యాంటీన్లను అక్షయ పాత్రకిచ్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ట్రిపుల్‌ఐటిలో విద్యార్థులకు నిర్వహించే క్యాంటీన్లలో లోపాలు ఉన్నాయనే పేరుతో వారి కాకుండా అక్షయపాత్ర అనే సంస్థకు అప్పగించాలనుకోవడంలోనే పొరపాటు ఉందని తెలిపారు. ఇప్పుడు నిర్వహణ చేస్తున్న నిర్వాహకులకు ఒక విద్యార్థికి రోజుకు రూ.90 మాత్రమే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అక్షయ పాత్ర సమస్తకు ఇవ్వాలనుకుని వారికి మాత్రం రూ.120 ఇవ్వాలని చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రం మొత్తం ఒక వ్యక్తి నిర్వహణ చేయడం వల్ల వారికి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకి దగ్గర సంబంధాలు ఉంటాయి కాబట్టి విద్యార్థులకు ఇచ్చే ఆహారంలో నాణ్యత బలహీనంగా ఉండే ఆస్కారం ఉందని పేర్కొన్నారు. పెద్ద సంస్థలకు విద్యార్థులకు సంబంధించిన క్యాంటీన్లు ఇవ్వకపోవడమే మంచిదని తెలిపారు. విద్యాసంస్థలలో ఇలాంటి వారికి ఇవ్వకుండా ఉంటేనే మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ధర్మస్థలి ఘటనపై విచారణ జరపాలి

ప్రజాశక్తి - కడప: ధర్మస్థలి హత్యలు, అత్యాచారాలపై విచారణ జరపాలని ఎఐసిసి కో-ఆర్డినేటర్ సత్తార్, డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు నాసిర్ హుస్సేన్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన 1200 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ మంజునాథ స్వామి దేవస్థానం వద్ద వందలాది యువతీ యువకుల, బాలికల శవాలు తవ్వే కొద్ది బయటపడుతున్న విషయమై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాసిర్‌ఖాన్, మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్రమ్, మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు ఆసిఫ్‌ఖాన్, పిసిసి మాజీ కార్యదర్శి కర్నాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.8 కోట్ల చెత్త పన్ను డబ్బులెక్కడ?

ప్రజాశక్తి - కడప: రూ.8 కోట్ల రూపాయల చెత్త పన్ను వసూలు చేసిన వారిపై శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైసిపి నాయకులు కార్పొరేటర్లు, వైసిపిటియుసి నాయకులు కడప కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ రసీదుల స ృష్టించి చెత్తపన్ను డబ్బు కోట్ల రూపాయలు అధికారులు దండుకు న్నారన్నారు. ప్రజలను మోసం చేసి అక్రమంగా పన్ను వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జులు, కో-ఆప్షన్ సభ్యులు, యువజన విభాగం నాయకులు, వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు జాషువా, నగర అధ్యక్షులు నాగరాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె: మండలంలోని ఇప్పెంటలో ఎస్‌సి కాలనీ మహిళలకు పెరటి తోట పెంపకంపై సోమవారం కెవికె అధికారులు అవగాహన కల్పించారు. వారికి ఉచితంగా పెరటితోటకు కావలసిన విత్తనాలు, మునగ మొక్కను అందజేశారు. పెరటి తోటలో మొక్కల పెంపకంలో మెలకువలను, ఆకుకూరలు, కూరగాయలు తినడం వల్ల మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని పండించుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రకృతి వ్యవసాయ విభాగం ఎస్వీ ప్రవీణ్ కుమార్ కెవికె శాస్త్రవేత్తలు ప్రశాంతి, మానస మహిళలకు పెరటి తోట పెంపకంపై అవగాహన కలిగించి వాటి పరిరక్షణకు తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అడిషనల్ డిపిఎం వసంతకుమారి, నీలకంఠ రెడ్డి, గంగిరెడ్డి, అన్నపూర్ణ, మాస్టర్ ట్రైనర్‌లు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కడప అర్బన్: విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యుత్ కార్మికుల సమస్యలపై డిఆర్‌ఒ విశ్వేశ్వర్ నాయుడుకి యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈనెల 7న చలో విద్యుత్ సౌధను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. 2022 పిఆర్‌సి అరియర్స్‌ను వెంటనే కార్మికులకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ప్రభుత్వం కూడా రూ.కోటి ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలని పేర్కొన్నారు. 20, 25 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. 2022 పిఆర్‌సి అరియర్స్‌ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని కోరారు. కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని చెప్పారు. ప్రతి సబ్ స్టేషన్‌లో నైట్‌వాచ్ వినియో గించాలని పేర్కొన్నారు. కార్మికులు అనారోగ్యం పాలైన, యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను ఇవ్వాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షల ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం లభించలేదని చెప్పారు. 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన, పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యునైటెడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, యూనియన్ జిల్లా నాయకులు మధుసూదన్ నాయుడు, టిఎలొసి బాషా, యుఇఐయు డిస్కాం అధ్యక్షులు శివశంకర్, జిల్లా నాయకులు సురేంద్ర, నాగమల్లయ్య పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

జడ్‌పిటిసి ఉప ఎన్నికలు నిర్వహించే పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎస్‌పి అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. మండలంలోని కొత్త మాధవరం, మంటపంపల్లి పోలింగ్ బూతులను పరిచిలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు ఎవరైనా సమస్యలు సృష్టిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కొన్ని ప్రాంతాలలో పోలీస్ ఫికిటింగులులు కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ బూతులలో సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మకంగా ప్రాంతాలకు గుర్తించామని కొంతమంది రౌడీ షర్టులపై బైండోవర్ కేసులు కూడా చేశామని వారు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడకుండా హెచ్చరించారు.

కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయండి

ప్రజాశక్తి-కడప అర్బన్: ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు నిరుద్యోగులకు ఎప్పుడూ ఇస్తారని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు ప్రశ్నించారు. సోమవారం డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, కెవిపిఎస్ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఎస్‌సి, బిసి, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఎన్నికల ప్రచారంలో యువతకు రుణాలు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం లాగా కార్పొరేషన్‌లు ఖాళీగా ఉంచమని, నిధులు కేటాయించి కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇంతవరకు రుణాలు మంజూరులో జాప్యం కొనసాగుతూ ఉందని చెప్పారు. నిరుద్యోగుల ద్వారా దరఖాస్తులు స్వీకరించి,బ్యాంకుల ద్వారా ఇంటర్వ్యూ లు కూడా పూర్తి చేశారని, కానీ అర్హుల జాబితా ఇంత వరకు విడుదల చేయలేదన్నారు. కార్పొరేషన్ నిధులను పక్క సంక్షేమ కార్యక్రమాలకు వాడడం ద్వారా కార్పొరేషన్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. దీని ద్వారా నిరుద్యోగులకు మొండి చేయి చూపించడమేనన్నారు. స్వయం ఉపాధి ద్వారా సబ్సిడి కింద రుణాలు వస్తే వ్యాపారాలు చేసుకోవాలని ఆశగా ఎదురు చూస్తున్న యువతకు నిరాశే మిగులుతున్నదని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రుణాలు మంజూరు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

కెఎస్‌ఆర్‌ఎం ప్రిన్సిపల్‌గా నాగేశ్వర ప్రసాద్

ప్రజాశక్తి-కడప అర్బన్ : కెఎస్‌ఆర్‌ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ప్రొఫెసర్ టి.నాగేశ్వర ప్రసాద్ కొత్త ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించారు. సోమవారం కాలేజీ కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్‌రెడ్డి కొత్త ప్రిన్సిపల్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రాజేశ్వరమ్మ మాట్లాడుతూ కొత్త ప్రిన్సిపల్ అనుభవం మా కాలేజీ కొత్త సవాళ్ళు అధికమిస్తుందని తెలిపారు. చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలతో మా కాలేజీ మరిన్నీ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. విద్యా రంగంలో ఆయన చేసిన కృషికి గర్విస్తు మా సంస్థ మరింత అభివృద్ధి చెందాలని, పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ నాగేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి అన్ని వర్గాల సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి, నాణ్యమైన ఇంజినీరింగ్ విద్యను అందించడానికి కట్టుబడి ఉన్నానని వెల్లడించారు. కార్యక్రమంలో డీన్లు, వివిధ విభాగ అధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంకితభావానికి ప్రతిరూపం : ప్రస్తుత ప్రిన్సిపల్‌గా పనిచేసిన డాక్టర్ వి.ఎస్.ఎస్.శ్రీనివాసమూర్తి అంకిత భావానికి ప్రతి రూపమని చంద్ర ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. జులై 31న ఉద్యోగ విరమణ పొందారని తెలిపారు. 35 సంవత్సరాల సుదీర్ఘ విద్యాసేవ తర్వాత పొందిన విరమణ అయ్యారని చెప్పారు.

ప్రిన్సిపల్ నాగేశ్వర ప్రసాద్‌ను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

తల్లిపాల విశిష్టత గురించి వివరిస్తున్న సిడిపిఒ శ్రీదేవి

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యదాయకమని సిడిపిఒ శ్రీదేవి, సూపర్‌వైజర్ భారతి సూచించారు. మండల పరిధిలోని దుంపలగట్టు అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు పట్టించడం వల్ల క్యాన్సర్ వంటివి దరిచేరవన్నారు. బిడ్డ ఎదుగుదలతోపాటు అంటువ్యాధులు సోకకుండా ప్రయోజనం ఉంటుందన్నారు. శిశువుకు జన్మనిచ్చిన తల్లి బిడ్డకు పాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త గంగావతి, సచివాలయం ఎఎన్ఎంలు గంగాదేవి, వెంకట సుబ్బమ్మ, ఎమ్ఎల్‌హెచ్‌ఒ మహిత పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదని శాసనమండలి మాజీ సభ్యులు డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఎదుగుదల, అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలు అందిస్తుందన్నారు. వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న యాంటీ బాడీస్ వల్ల రోగ నిరోధక శక్తిని అందిస్తాయన్నారు. అనంతరం రాఘవరెడ్డి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రుపాలు తాపించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కులు కాలరాసే జిఒను రద్దు చేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల్లో పేరెంట్స్ కమిటీకి తప్ప మిగిలిన వారికి ప్రవేశం లేదని చెప్పేసి రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు ఈనెల1న ఒక ఆర్డర్ కాపీని పాస్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యాశాఖ కమిషనర్ కోన శశిధర్‌కి విద్యాశాఖ రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి తెలిసో తెలియకనో రాష్ట్ర డైరెక్టర్ ఒక జిఒ వంటి ఆర్డర్ కాపీని వెలుగులోకి తెచ్చారన్నారు. దీన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. తక్షణమే ఈ ఆర్డర్‌ను రద్దు చేయాలని కోరుతున్నామన్నారు.

చాపాడు : పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరిని పాఠశాలలోకి అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించేలా ఉన్నాయని తెఇపారు.

15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలి

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే గ్రామ పంచాయతీలకు విడుదల చేయాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేయకుండా దారి మళ్లించి గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసిందని కూటమి పార్టీలు విమ ర్శించాయన్నారు. ప్రస్తుతం అదేపని కూటమి ప్రభుత్వం కూడా చేయడం శోచనీయమని విమర్శించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను రూ.2,109 కోట్లు రాష్ట్రానికి విడుదల చేసిందన్నారు. 10 రోజుల్లోపు ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు బదలాయించాలని డిమాండ్ చేశారు. నిధులు లేక పారిశుధ్యం పడకేయడంతో మురికి కూపాలుగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. వేంపల్లె గ్రామ పంచాయతీలో 60మంది పారిశుధ్య సిబ్బందికి 4 నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు.

12న పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నిక

మొత్తం ఓటర్లు 10,601 - మహిళలు 5,464, పురుషులు 5,137 - మహిళా ఓటర్లే అధికం

ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి చలపతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నిక ఈనెల 12న రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తోంది. పులివెందుల పరిధిలో మొత్తం 10,601 ఓట్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు 5,464 మంది ఉండగా, పురుష ఓటర్లు 5,137 ఉన్నారు. మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. పులివెందుల జడ్‌పిటిసి పరిధిలో ఆరు పంచాయతీలుండగా.. రాగిమానుపల్లెలో మొత్తం ఓట్లు 1,243 కాగా, ఇందులో మహిళా ఓటరు 651, పురుషులు 592 మం ది, అచ్చవెళ్లి పంచాయతీలో మొత్తం ఓట్లు 991, ఇందులో మహిళా ఓటర్లు 504, పురుష ఓటర్లు 499, ఎరిపల్లె పంచాయతీలో 636 ఓట్లు ఉండగా ఇందులో మహిళా ఓటర్లు 307, పురుషులు 329, ఎర్రబల్లి పంచా యతీలో మొత్తం ఓటర్లు 3,9 01 ఉండగా ఇందులో మహిళలు 2,034, పురుషులు 1,867, అలాగే ఈ కొత్తపల్లె పంచాయతీలో మొత్తం ఓటర్లు 1,273 కాగా, మహిళలు 649, పురుషులు 624, కణంపల్లె పంచాయతీ పరిధిలో మొత్తం ఓటర్ల 602 కాగా ఇందులో మహిళా ఓటర్లు 322, పురుష ఓటర్లు 280 మంది ఓటర్లు ఉన్నారు. పులివెందుల జడ్‌పిటిసి పరిధిలో 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చలపతి తెలిపారు.

ఉప ఎన్నికను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తాం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ డబ్బు, అహంకారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికలు నిర్వహించే ధోరణి పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ కుటుంబీకులకే దక్కుతుందన్నారు. ఇది నిజమో కాదో.. మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సతీష్‌కుమార్ రెడ్డి చెప్పాలని సవాల్ విసిరారు. టిడిపిలో సతీష్‌రెడ్డి ఉన్నప్పుడు పులివెందుల నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగినా టిడిపి పోటీకి వెళితే పోలీసులను అడ్డుపెట్టుకొని ఆ అభ్యర్థులపై దాడులు చేయించడం కిడ్నాప్ చేసింది వైఎస్ కుటుంబ సభ్యులు కాదా అని ప్రశ్నించారు. 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మీద టిడిపి తరపునుంచి పోటీచేసిన సతీష్‌రెడ్డి లింగాల గ్రామంలో ప్రచారానికి వెళుతుంటే పోలీసులను అడ్డుపెట్టుకొని రోడ్డుకు అడ్డంగా నాయకులు వారి కార్యకర్తలు బండ్లు పెట్టి మాపై రాళ్ల దాడి చేసిన విషయం నిజం కాదోలేదో సతీష్‌రెడ్డి చెప్పాలన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజం.. అలాంటిది వైఎస్ కుటుంబ ఓటమిని ఎరగలేదని అంటున్నారు. వైఎస్ కుటుంబంలోనే రాజశేఖర్‌రెడ్డి భార్య విజయమ్మ, వాళ్ల తమ్ముడు వివేకానందరెడ్డి చాలాసార్లు ఓడిపోయారు.. ఇది రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి గుర్తుండకపోవచ్చు అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తూగుట్ల రాఘవరెడ్డి, బొజ్జ మైసూరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోటాపోటీగా జడ్‌పిటిసి ఉప ఎన్నిక ప్రచారం

పులివెందుల జడ్‌పిటిసి ఉపఎన్నిక ప్రచారం పోటాపోటీగా నిర్వహించారు. కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, వైసిపి అభ్యర్థి హేమంత్‌రెడ్డి మధ్య పోటీ హోరాహోరీగా జరగనుంది. ఈ నేపథ్యంలో సోమవారం బిసి సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పూత్తా చైతన్య రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఎన్నికల నిర్వహించారు. అచ్చివెల్లి గ్రామంలో వైసిపి నుంచి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పి.రామసుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రచారం చేశారు. తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఇరుపార్టీల నాయకులు ఓటర్లను కోరారు.

కాలువల్లేక మురుగు నీరు రోడ్లపైనే

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్‌బాషా

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు శివారు ప్రాంతమైన పెన్నానగర్‌లో కాలువలు లేక మురుగు నీరు రోడ్లపైనే ప్రవహిస్తోందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్‌బాషా ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పెన్నానగర్ ప్రాంతంలో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇర్ఫాన్‌బాషా మాట్లాడుతూ వీధుల గుండా మురుగు నీరు ప్రవహిస్తుందని, ఇలాంటి స్థితిలో ప్రజలు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. పాలకులు, అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారని విమర్శించారు. ఓట్ల సమయంలో నేతలకు ప్రజలు గుర్తుకు వస్తారన్నారు. గెలిచిన తర్వాత వీరిని పట్టిం చుకునే నాధుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఇక్కడ మురుగునీటి సమస్య ఎక్కువగా ఉందన్నారు. కనీసం మురుగు కాలువలు కూడా నిర్మించలేని దుస్థితిలో సోములవారిపల్లి పంచాయతీ ఉందన్నారు. మురుగు కాలువల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల ఇక్కడి వీధులు దుర్గంధం వెదజల్లుతూ దోమలు, పందులకు ఆవాసాలుగా తయారయ్యాయని తెలిపారు. స్థానికంగా ప్రజలు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నాని తెలిపారు. పెన్నా నగర్ వాసుల సమస్యల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించాలని, త్వరితగతిన వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి వెనుకాడబోమని ఇర్ఫాన్‌బాషా తెలిపారు.

6న విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 6న స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ దివిజా సంపతి తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆమె మాట్లాడుతూ 6న ఉదయం 8-30 పోటీలు ప్రారంభమవుతాయన్నారు. విజేతలకు ఈనెల 15న బహుమతులు అందజేస్తామన్నారు. 9వ తరగతి నుంచి ఇద్దరు, పదవ తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులకు మాత్రమే అవకాశమన్నారు.

చేసిన అభివృద్ధి పనులే విమర్శలకు సమాధానం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలో చేసిన అభివృద్ధి పనులే విమర్శలు చేసేవారికి సమాధానం చెబుతాయని కూటమి నేత గోనా పురుషోత్తమ్‌రెడ్డి తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం వైసిపి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డిపై, కూటమి ప్రభుత్వం పనితీరుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. జమ్మలమడుగులో అభివృద్ధి పరుగులు పెడుతోం దన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే నాలుగు అమలయ్యాయన్నారు. విమర్శలు చేయడం మాని, సూచనలు ఇవ్వాలని ఆయన హితవు పలికారు.

పురస్కారం బాధ్యతను మరింత పెంచింది

ప్రజాశక్తి - చాపాడు

అవార్డు అందుకుంటున్న బొమ్మిశెట్టి రమేష్

పురస్కారం తన కర్తవ్యాన్ని, బాధ్యతను మరింత పెంచిందని రచయిత, చరిత్ర కారుడు బొమ్మిశెట్టి రమేష్ పేర్కొన్నారు. హైదరాబాద్ లకిడికపూల్ పీఎం బిర్లా మ్యూజియం భాస్కర ఆడి టోరియంలో హెల్పింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు పి.శిరీషారెడ్డి ఆధ్వర్యంలో ఆది వారం కీర్తిరత్న ఐకానిక్ టాలెంట్ పురస్కారాల సభలో రమేష్ అవార్డు అందుకున్నారు. ముఖ్య అతిథిగా తెలుగు చలనచిత్ర నటుడు సూర్య చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రచయిత మాట్లాడుతూ పుర స్కారాలు రచయితలకు, చరిత్ర కారులకు తమ విధిని ఉత్తే జితంగా ఉండేందుకు దోహద పడతాయన్నారు. గత అయిదేళ్లుగా సాహిత్యం, చరిత్ర పరి శోధనలోనూ విశేష కృషి చేసినందుకు గుర్తింపు లభించిందన్నారు. రచయితలు, కవులు, చరిత్రకారులను ప్రభుత్వపరంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా రికవరీ చీఫ్ శేఖర్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్, ఎస్‌సిఎస్‌టి కమిషనర్ రాంబాల్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ బొమ్మిశెట్టి మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, సాఫ్ట్వేర్ ఇంజినీర్ బండి పిచ్చోళ్ల తిరుమలేష్, అశోక్, ఎపి పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు, పత్రా మంచాల వెంకటేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 37/2025

కుంచం దినేష్ రెడ్డి, తండ్రి వెంకట సుబ్బారెడ్డి, వయస్సు 28 సం॥లు, తప్పెట ఓబాయపల్లె గ్రామము, చాపాడు మండలం, వై.యస్.ఆర్ కడప జిల్లా. **...పిటిషనరు/డెబిటార్**

Vs

1. భూమిరెడ్డిపల్లి కొండా రెడ్డి, తండ్రి పెద్ద ఎరికలు రెడ్డి
2. అన్నెపు రామి రెడ్డి, తండ్రి పెద్ద సుబ్బి రెడ్డి
3. శీలం సంజీవ రాయుడు, తండ్రి బాల సంజన్న
4. తప్పెట రామ సిద్దా రెడ్డి, తండ్రి సిద్దా రెడ్డి
5. పొలిమేర బ్రహ్మానంద రెడ్డి, తండ్రి నారాయణ రెడ్డి
6. చిలకల హరి, తండ్రి వెంకట రాముడు,
7. భూమిరెడ్డిపల్లి రామ లక్ష్మి రెడ్డి, తండ్రి పుల్లా రెడ్డి
8. నల్లగొండ నరసింహా రెడ్డి, తండ్రి సుబ్బా రెడ్డి
9. వలదాసు వెంకట రమణ, తండ్రి క్రిష్ణయ్య
10. జిల్లెల్ల రాయుడు, తండ్రి రమణయ్య

...రెస్పాండెంట్స్

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరు పిటిషనులోని పిటిషనరు తనని ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టు యందు పై నెంబరు డెబిటార్ ఐ.పిని దాఖలు చేసి యున్నాడు. అట్టి ఐ.పి యందు ఎవరికైనా, ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు వారి యెదుట 12.09.2025వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

వాయిదా తేది. 12-09-2025

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

జి. వెంకట సుబ్బయ్య,
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

రాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

O.S.No. 225/2024

శ్రీమతి దండే భారతి. **...వాది**

Vs

1. వల్లంకొండు వరదరాజు & 3 ఇతరులు.

...ప్రతివాదులు

పై దావాలో 2వ ప్రతివాదికి పత్రికా ముఖముగా సమను

To

D2. అల్లం శేషయ్య, S/o పుల్లయ్య, సంఘంపేట, H/o పెద్ద బెస్తవీధి, కడప నగరం.

అను మీరు 2వ ప్రతివాదిగా మరియు ముగ్గురి మీద, వాది Specific performance of Agreement of Sale & Permenent Injuction ఉత్తర్వులు కోరుచూ పై దావాను సలుపగా, సదరు దావాలో మీ యొక్క హాజరుకు గాను 19.08.2025వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 19.08.2025వ తేదీ ఉ.గం.10.30 ని॥లకు రాజశ్రీ పై కోర్టు నందు మీకు ఏమైనా ఆక్షేపణలున్న అభ్యంతరాలు వున్నయెడల కోర్టు వారికి తెలుపుకోనంతట పై దావాను మీ పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 05.08.2025

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్. సుధాకర్ బాబ్జీ
వకీలు, కడప.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 22/2022

O.S.No. 351/2017

ఎమ్.లక్ష్మీక్రిష్ణారెడ్డి, తండ్రి పెద్ద బయపురెడ్డి, వయస్సు 60 సం॥లు, హిందు, టీచర్, సాకిన్ డోర్ నెం.23/60, నాగలకట్ట వీధి, జమ్మలమడుగు, కడప జిల్లా.

...పిటిషనర్/D.Hr.

Vs

గాలి శ్రీనాథరెడ్డి, తండ్రి రామచంద్రారెడ్డి, వయస్సు 51 సం॥లు, చిట్స్ వ్యాపారం, సాకిన్ డోర్‌నెం.26/847-4-1, గురవయ్య తోట, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

...రెస్పాండెంట్/J.Dr.

రెస్పాండెంట్‌కు U/021 Rule 22 నోటీసు

పై నెంబరు E.P.ని పిటిషనరు/D.Hr. నీ తాలుకు E.P. షెడ్యూల్ ఆస్తిని జప్తు చేసి E.P. మొత్తం రాబట్టుకొనుటకు గాను దాఖలు చేసియున్నాడు. అట్టి E.P. యందు నీ పైన డిక్రీ అమలు (U/o 21 Rule 22) పరుచటకు మరియు నీ హాజరు కొరకు వాయిదా 26.08.2025వ తేదీన ఉంటు వున్నది. కావున అట్టి దినం ఉదయం 10.30 గంటలకు నీవు పై రాజశ్రీ కోర్టు వారి ఎదుట ఖుద్దన గాని, వకీలు ద్వారా గాని హాజరయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు లేనియెడల నీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 26.08.2025

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

ఎమ్.ఎస్. చంద్రశేఖర్ రెడ్డి
అడ్వకేట్,
జమ్మలమడుగు.

రాజశ్రీ ప్రొద్దుటూరు 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

O.S.No. 54/2012

1. పేర్ల పార్వతమ్మ, చనిపోయినందున వార్సు రీత్యా వార్సులు 2 to 5 వాదులు
2. పేర్ల గోపినాథ్ రెడ్డి, S/o లేట్ శివారెడ్డి, D.No.2/552, శాస్త్రీనగర్, వైఎమ్ఆర్ కాలనీ, ప్రొద్దుటూరు.
3. కందుల మహేశ్వరి, W/o రాజమోహన్ రెడ్డి, రేడియోస్టేషన్ ప్రక్కన, జిల్లా కోర్టు రోడ్డు, కడప.
4. కె.లక్ష్మిదేవి, W/o మంజునాథ్ రెడ్డి,
5. కె. పద్మావతి, W/o మల్లిఖార్జున రెడ్డి, 4,5 వాదులు సాకిన్ H.No. 52, 4వ క్రాస్, 5వ పేజ్ రాజాజినగర్, వెస్ట్ కార్డ్ రోడ్డు, శివన్న హల్లి, కర్నాటక స్టేట్.

...వాదులు

Vs

17. పేర్ల చైత్రారెడ్డి, D/o లేట్ చంద్రశేఖర్ రెడ్డి, మైనర్,
18. పేర్ల యజ్ఞారెడ్డి, D/o లేట్ చంద్రశేఖర్ రెడ్డి, మైనర్, ఇరువురు మైనర్లు అయినందున వీరికి వీరి తల్లి 16వ ప్రతివాది అయిన పేర్ల లక్ష్మి గార్డియన్, ఇరువురు సాకిన్ D.No.4/811J, ఎర్రగుంట్ల టౌన్.

...17, 18 ప్రతివాదులు

17, 18 ప్రతివాదులకు దావా సమన్లు

ఈ నెంబరు దావాలోని వాదులు 17.8.2015వ నాటి రిజిష్టర్ భాగపరిష్కారం దస్తావేజు మరియు 19.08.2015వ తేదీ నాటి రిజిష్టర్ సెటిల్‌మెంటు దస్తావేజులను రద్దు చేస్తూ దావా ఆస్తులను తొమ్మిది(9) సమ భాగాలుగా భాగ పరిష్కారం కోరి అందులో ఒక భాగం ఆస్థులను వాదులకు పంపకం చేయవలెనని కోరి దావా దాఖలు చేసినారు. అట్టి దావా 06.08.2025వ తేదీన వాయిదా వున్నది. ఇందులో మీలో ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల పై తెలిపిన కోర్టు యందు హాజరై ఆక్షేపణలు తెలుపవలెను. లేనంతట దావాను మీ పరోక్షమున తీర్మాణించబడును.

సి.సుదర్శన రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA

O.S.No.1138/2021

Mulla Fathimunnissa Begam and others. **...Plaintiffs**

Vs

4)Mulla Mohammed Shakir, S/o. M. Mahaboob Basha, Aged 58 years, Muslim, R/a. D.No.6/214-4, Kadapa City.
10)P. Palagerisha, S/o. Not Known, aged not known, R/a. D.No.44/37/498, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.
30) Beebi Palagiri, W/o. Not Known, aged not known, R/a. D.No.44/37-441, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.
31) Beebi Palagiri,, W/o. Not Known, aged not known, R/a. D.No.44/37-441-1, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.
37) Pyarijan Shaik, W/o. Not Known, aged not known, R/a. D.No.44/37-370, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.
42) Bukke Santhamma, W/o. Not Known, aged not known, R/a. D.No.44/37/38, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.
49) C. Sreenivasulu, S/o. Not Known, aged not known, R/a. D.No.44/37-387, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.
50)S. Shairun Bee, W/o. Not Known, aged not known, R/a. D.No.1/346, Bhagath Singh Colony, Chemmumiahpet, Kadapa City and District.

...Defendants No.4, 10, 30, 31, 37, 42, 49 and 50

NOTICE

పై దావాలో ప్రతివాదులు 4,10,30,3, డి37, 42, 49, 50లకు ఎన్నిమార్లు నోటీసు పంపినను తీసుకొన కాల హరణము చేయుచున్నారు. కాబట్టి మీరంతా పై దావాలో పై కోర్టులో 12.08.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణ వున్న ఎడల తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును. అని ఇందుమూలకముగా తెలియజేయడం అయినది.

//By Court Order//

S.MASTHAN VALLI
M.Com.,L.L.B.,
Advocate & Notary
Kadapa.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PRODDATUR

I.P.No. 22/2025

RachamReddy. JagadeeswaraReddy, aged about 45 years, S/o Raja Gopal Reddy, R/at D.No.4-210, Korrapadu Village, Rajupalem Mandal, Kadapa Dist.

...Petitioner

Vs

1) PGM Jewelers, Yezdan, aged about 47 years, Son of not known, D.No. not known Mainbazar, Proddatur town, Kadapa District. Cell No.9959829786.
2) Irfan Jewelers, Irfan, aged about 50 years, Son of not known, N.S.complex Room No.18, old market, Proddatur town, Kadapa District. Cell No.9866884201.
3) J.P Jewelers, Obulesu, aged about 55 years, Son of not known, N.S. Complex, Room No.16, old market, Proddatur town, Kadapa District. Cell No.9866477986.
4) Krishna Jewelers, Satyam, aged about 52,years, Son of not known, D.No. not known old market, Proddatur town, Kadapa District. Cell No.9440779123.
5) Jakir, aged about 36 years Son of not known, N.S. Complex, Room No.11, old market, Proddatur town, Kadapa District.
6) ObulaReddy(Bangles cutting), aged about 30 years, Son of not known, Darga bazaar, D.No. not known Oldmarket, Proddatur town, Kadapa District. Cell No.8309270541.
7) Raghuram Jewelers, Raghuram aged about 50 years, Son of not known, D.No. not known Mainbazar, Proddatur town, Kadapa District. Cell No.9291207307.
8) Sachinsait, aged about 40 years, Son of not known, MRK Complex, Room No.11, Rajabata street, beside library, Old market, Proddatur town, Kadapa District. Cell No.8121744784.
9) Kanala VisweswaraReddy, aged about 47 years, Son of not known, D.No. not known, Jammalamadugu town, Kadapa District. Cell No.9701716667.
10) Y.PullaReddy, aged about 60 years, Son of not known, D.No. not known Veterinary hospital street, Chagalamarri town, Nandyala District. Cell No.9441048596.
11) Guddeti BhaskarReddy, aged about 60 years, Son of SubbaReddy, Salivendul village, D.No. not known, Jammalamadugu mandal, Kadapa Dist.
12) LakkiReddy Ramanamma, aged about 38 years, wife of TirupathiReddy, D.No. not known Tanguturu village, Rajupalem mandal, Kadapa District. Cell No.9505661466.
13) Mudiam RamakrishnaReddy, aged about 60 years, Son of not known, D.No.5/95-A, Gokulnagar, Proddatur town, Kadapa District. Cell No.8008440073
14) Bana KrishnaReddy, aged about 55 years, Son of VenkataReddy, D.No.13/27, Gokulnagar, Proddatur town, Kadapa District. Cell No.9885064152.
15) Nirmala (Anganvadi teacher), aged about 45 years, wife of not known, Eruvapalem village, D.No. not known Rajupalem mandal, Kadapa District. Cell No.9885930865.
16) RamasubbaReddy aged about 65 years, son of not known, D.No. not known ,near Kothapalli ring road, MVR Colony, Proddatur town, Kadapa Dist. Cell No.9989986001.
17) Tummaluru VeeraReddy aged about 55 years, son of BalaveeraReddy, D.No. not known, Sannapalli village, Khajipeta mandal, Kadapa District. Cell No.9491514405.
18) Ponnapureddy SrinivasulaReddy aged about 55 years, son of Pedda KullaiReddy, D.No. not known, Medidinne village, Peddamudiam mandal, Kadapa District. Cell No.8106877270.
19) Chavva NageswaraReddy aged about 50 years, son of not known, D.No. not known ,Tadipatri town, Ananthapur District. Cell No.9182151268.
20) N.GovindaReddy aged about 45 years son of not known, D.No. not known Peddakandukuru village, Allagadda Mandal, Nandyala District. Cell No.9441718316.
21) HarikrishnaReddy aged about 40 years son of not known, Naraharipuram village, D.No. not known Chapadu mandal, Kadapa District. Cell No.9573577589.
22) VedavyasaReddy aged about 35 years son of RamamohanReddy, D.No. not known Vulavapalli village, Peddamudia mandal, Kadapa District. Cell No.9502322026.
23) Yennam Bhagyamma, aged about 55 years, wife of NarapuReddy, D.No. not known, Korrapadu village, Rajupalem mandal, Kadapa District Cell No.6301773902.
24) Palempalli VenkatasubbaReddy, aged about 55 years, son of Balaveera Reddy, D.No. not known, Naraharipuram, Chapapdu mandal, Kadapa District. Cell No.8897400896.
25) Palempalli LakshminarayanaReddy, aged about 40 years, son of NarasimhaReddy, D.No. not known, Naraharipuram, Chapapdu mandal, Kadapa District. Cell No.9502819464.
26) VenkatasubbaReddy, aged about 60 years, son of not known, D.No. not known Akkampalli village, Sanjamala mandal, Nandyala District. Cell No.9550483670.
27) Y.GuruprasadReddy, aged about 50 years, son of not known, D.No. not known, Narsireddypalli village, B.Matam mandal, Kadapa District. Cell No.8106708342.
28) E.DoraswamyReddy, aged about 65 Years, Sri SaiRajeswari enclave, D.No. not known,Muddanur road, Jammalamadugu, Kadapa District. Cell No.9949042616.
29) Yennam VenkataramiReddy, aged about 60 years, son of Venkatarami Reddy, D.No. not known, Moragudi village, Jammalamadugu, Kadapa District.
30) DonthiReddy RangaReddy, aged about 65 years, son of DuggiReddy, D.No.13/181, Chowdamma temple street, YMR colony, Proddatur town Kadapa District. Cell No.9959661449.
31) Dhanireddy. ObulaReddy, aged about 68 years, son of NarsiReddy, D.No. 5/156-C, Housing board colony, Proddatur town, Kadapa District. Cell No.9441052679.
32) K.VuttahasanReddy, aged about 65 years, son of not known, D.No.5/156-B, Housing board colony, Proddatur town, Kadapa District. Cell No.7981790069.
33) RachamReddy RamachandraReddy, aged about 60 years, son of not known, D.No.8/8-B, Bhagathsing colony, Proddatur town, Kadapa Dist. Cell No.7013444346.
34) Donthireddy VijayabhaskarReddy, aged about 60 years, son of Ranga Reddy, D.No. not known Korrapadu village, Rajupalem mandal, Kadapa District.
35) Guda SrinivasulaReddy, aged about 50 years, son of not known,Gullakunta village, Peddamu diam mandal, Kadapa District. Cell No.9494881093.
36) Korrapati VijayabhaskaraReddy, aged about 55 years, son of EswarReddy, D.No. not known, Korra padu village, Rajupalem mandal, , Kadapa District. Cell No.9705779449.
37) DhaniReddy LakshmiReddy, aged about 70 years, son of ObulaReddy, D.No. not known, Korrapadu village, Rajupalem mandal, , Kadapa District. Cell No.9052212310.
38) Bana KondaReddy, aged about 55 years, son of KondaReddy, D.No. not known, Korrapadu village, Rajupalem mandal, , Kadapa District. Cell No.9849297319.
39) Dhanireddy Soundarya, aged about 35 years, wife of SrikanthReddy, D.No. not known, Korrapadu village, Rajupalem mandal, , Kadapa District.
40) DhaniReddy NarendranathReddy, aged about 45 years, son of Narasimha Reddy, D.No. not known, Korrapadu village, Rajupalem mandal,Kadapa District.Cell No.8519846256.
41) DhaniReddy NarisiReddy, aged about 40 years, son of NarasimhaReddy, D.No. not known, Korrapadu village, Rajupalem mandal, , Kadapa District.
42) Rachagolla Balanna, aged about 75 years, son of not known,D.No. not known, Korrapadu village, Rajupalem mandal, Kadapa District.
43) Gongati RamiReddy, aged about 65 years, son of SubbaReddy, D.No. not known, Gadeguduru village, Rajupalem mandal, , Kadapa District. Cell No.7680878013.
44) Ande ChandrasekharReddy, aged about 50 years, son of not known, D.No. not known, Nallavagupalli village, Rudravaram mandal, Nandyala Dist. Cell No.9959024320.
45) Moola EswaraReddy, aged about 55 years, son of MiniReddy, D.No. not known, Gopulapuram village, Duvvuru mandal, , Kadapa District. Cell No.9848347049.
46) Palempalli SubbaReddy, aged about 55 years, son of VeeraReddy, D.No. not known, Naraharipuram village, Chapadu mandal, , Kadapa District. Cell No.9515029316.
47) RachamReddy Manohar reddy, aged About 60 years, son of Pedda Keshal Reddy, D.No notknown, Korrapadu village, Rajupalem mandal, Kadapa District.
48) Siva Lakshumma, aged about 60 years, wife of Chenna Reddy, D.No. not known, N.Kottalapalle village, Peddamudium mandal,Kadapa District. Cell No.7670965442.
49) Mukkamalla Sujatha, aged about 40 years, wife of Narshima reddy, D.No. not known, Kesanna satram street, Jammalamadugu road, Proddatur Town, Kadapa District. Cell No.9392859595.

...Respondents

పబ్లిక్ నోటీసు

ఈ నెంబరులోని పిటిషనరు రాజశ్రీ పై కోర్టు నందు I.P. ని దాఖలు చేసి రూ.2,22,38,000/- తనకు అప్పులు ఉన్నట్లుగా చూపించి ఉన్నారు. అట్టి I.P.లో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న ఎడల 19.09.2025 నాడు రాజశ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలసినది.

వాయిదా తేది: 19.09.2025

//By Order of the Court//

పి. చంద్రశేఖర్, ఎమ్.శ్వేత, డి.షబ్బీర్
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు, కడప జిల్లా.